

# భద్రాచల రామదాసు
# సాహిత్యానుశీలన

సంపాదకులు : డా. జొన్నలగడ్డ భారతి



# భద్రాచల రామదాసు

# సాహిత్యానుశీలన

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్ - యు.జి.సి -
భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణా ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన
జాతీయ సదస్సు సంచిక

సంపాదకులు
డా॥ జొన్నలగడ్డ భారతి

తెలుగుశాఖ
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్
28. 10. 2016

# భద్రాచల రామదాసు సాహిత్యానుశీలన

28.10.2016 (శక.సం. 1938)


**సంపాదకులు**

**డా॥ జొన్నలగడ్డ భారతి**

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్

సంపాదక సలహామండలి

**ఆచార్య వెలుదండ నిత్యానందరావు**

అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

**ఆచార్య జి. అరుణ కుమారి**

ప్రొఫెసర్, తెలుగుశాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

**డాక్టర్ పిల్లలమర్రి రాములు**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

**డాక్టర్ సాగి కమలాకర శర్మ**

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

**డాక్టర్ పత్తిపాక మోహన్**

అసిస్టెంట్ ఎడిటర్ & ప్రోగ్రాం ఆఫీసర్, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా

**డాక్టర్ కోయి కోటేశ్వర రావు**

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోదాడ



ప్రచురణ

**మను పబ్లికేషన్స్, న్యూఢిల్లీ**

ప్రాప్తి స్థానం

**డా॥ జొన్నలగడ్డ భారతి**

**తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్,**

**హైదరాబాద్ - 500004 ఫోన్ : 94404 94409**

అక్షరాలంకరణ : **కావ్యశ్రీ గ్రాఫిక్స్, ఫోన్ : 934 797 1177**

ముద్రణ : **సాయి ప్రింటర్స్, నల్లకుంట, హైదరాబాద్, ఫోన్ : 9000878782**

**ISBN No. 978-81-931105-3-9**

వెల : రూ. 300.00

38. రామదాసు - దాక్షిణాత్య వాగ్గేయకారులు - ఎం. రామలక్ష్మి 211
39. భక్త రామదాసు జీవితం-భగవదనుగ్రహ లీలావిలాసం - డా॥ చిలుకూరి మధుసూదన్ రావు 218
40. భద్రాచల రామదాసు కీర్తనలు - రామతత్త్వోపాసన - డా॥ కె. సూర్యనారాయణ 222
41. దాశరథీ శతకం - సామాజిక విలువలు - డా॥ కె. కమల సుధారాణి 224
42. దాశరథీ శతకం - ఆత్మవిమర్శనం - డా॥ మట్టా సంపత్కుమార్ రెడ్డి 226
43. భక్త రామదాసు సంస్కృత కీర్తనలు - డా॥ జోషి సంతోష్ కుమార్ 228
44. రామదాసు శరణాగతి - డా॥ ఆర్. వరలక్ష్మి 232
45. దాశరథీ శతక ఆధ్యాత్మిక విస్ఫూర్తి - టేకుమళ్ళ వెంకటప్పయ్య 236
46. భక్తరామదాసు (అభి) వ్యక్తిత్వం - అనుశీలన - డా॥ డి.వి.ఎన్.డి. లక్ష్మి 240
47. దాశరథీ శతకం - సార్వకాలీన ధర్మాలు - బి. స్వప్న 243
48. భద్రాచల రామదాసు - దాశరథీ శతకం - కపిల భారతి 245
49. రామదాసు రచనలలో చారిత్రక సామాజిక అంశాలు - ఆలేటి పరంజ్యోతి 247
50. రామదాసు భక్తి కవిత్వం - తాత్త్విక విశ్లేషణ - డా॥ మన్నెమోని కృష్ణయ్య 251
51. దాశరథీ శతకం - సార్వకాలీనత - డా॥ వి. జయప్రకాశ్ 254
52. దాశరథీ శతకం - వ్యక్తిత్వ నిర్మాణం - డా॥ ఎ. రాజమల్లమ్మ 259
53. అంతర్జాల సినిమా మాధ్యమాలు - భక్తరామదాసు - డా॥ భారతి జొన్నలగడ్డ 261
54. భద్రాచల రామదాసు జీవితం - రచనలు - డా॥ బి. చిన్నవెంకటేశ్వర్లు 264
55. దాశరథీ శతకం - విభిన్న కోణాలు - నల్లమోతు సునీత, ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి 266
56. దాశరథి శతకంలో ఆధ్యాత్మిక మానవతా విశ్లేషణ - డా॥ బోనాల మురళి 269
57. తెలంగాణ వాగ్గేయకారుడు - కంచర్ల గోపకవీంద్రుడు - డా॥ నమిలికొండ సునీత 271
58. దాశరథీ శతకం - సామాజిక ఆధ్యాత్మిక దృక్పథం - గడ్డం సత్యపాల్ రెడ్డి 275
59. రామదాసు - సమకాలీన వాగ్గేయకారులు - డా॥ మొరంగపల్లి శ్రీకాంత్ కుమార్ 277
60. దాశరథి శతకం - భక్త్యావేశం - డా॥ రాపోలు శ్రీనివాస్ 284
61. రామదాసు కీర్తనలు - ధ్వన్యనుకరణ వైచిత్రి - అట్టెం దత్తయ్య 289
62. రామదాసు రచనలు - వాల్మీక, అవాల్మీకములు - ఎ. మారుతి 295
63. శతక సాహిత్యం - దాశరథీ శతకం - మంగళగిరి శ్రీనివాసులు 298
64. రామదాసు కీర్తనలలో సీతమ్మ - గోదల బీరయ్య 301
65. రామదాసు రచనలు - భాష - ఎం. ఇందిర 304
66. రామదాసు శతకం - సామాజికాంశాలు - మహేందర్ బర్ల 306
67. రామయ్య దర్శనానికై చెరసాలలో గోపన్న విన్నపాలు - కె. నాగవేణి 309
68. దాశరథీ శతకం - మానవీయత - పి. పద్మ 311
69. శ్రీరామ హృదయబీజం - రామదాసు కీర్తనలు - పర్వతరాజు శివకుమార్ 314
70. దాశరథీ శతకం - కంచెర్ల గోపన్న - కొంపల్లి సైదులు 316
71. దాశరథీ శతకం - ఆధ్యాత్మిక సందేశం - చిలుకూరి సోమయాచారి 318
72. భక్తరామదాసు రచనల్లో ఛందస్సు, అలంకార విశేషాలు - అద్దూరి సమ్మయ్య 320
73. దాస సాహిత్యంలో భద్రాద్రి రామదాసు వైశిష్ట్యం - ఉండేటి స్రవంతి 323
74. రామదాసు భక్తగానామృత తత్త్వం - వి. వేణు 326
75. రామదాసు కీర్తనల్లో రమణీయత - తిరునగరి శరత్చంద్ర 328
76. పాల్వంచ పరగణా పాలకునిగా కంచర్ల గోపన్న - అంజి చేవెళ్ళ 331
77. భద్రాచల రామదాసు కీర్తనలు (పట్టిక) 334


 ISBN 978-81-931105-3-9

# రామదాసు - దాక్షిణాత్య వాగ్గేయ కారులు

సంగీతమన్నది ఒక జాతి యొక్క జీవనాడుల స్పందన వల్ల పుడుతుంది వాగ్గేయకారులు దానిని క్రమంతో నిబంధిస్తారు. - మిక్కెల్ గ్లింకా.

సంఘ జీవియైన మానవుడు తాను సుఖానందానుభూతిని పొందినపుడో లేదా ఇతరులకు తన అనుభూతిని పంచాలనుకున్నపుడో చేసే ప్రదర్శన అతని సమస్త శరీరానికే సంబంధించినదై యుండి నర్తనానికి, గేయానికి దారితీస్తుంది. క్రమంగా ఆటలు దృశ్యకళలుగా, పాటలు శ్రవ్యకళలుగా ఆవిర్భవిస్తాయి. వీటిలో శ్రవ్య కళారూపాలు అనగల పాటలనుండే ధ్వనినాదాలు గుణంగా గలధాతువే ప్రాతిపదికగా విస్తృతి పొందినది గానము. అర్థభావాలు జీవంగా గలవి కావ్యముగా వికాసం చెందింది.

ధ్వని సంకేత సహకారం లేనిదే శబ్దార్థాలకీ స్వరప్రస్తారానికీ తావే లేదు కాబట్టి ఆ రెండింటి తోనే వాగ్వ్యవహార ముంటుంది. అది ఉద్వేగాలచేత ప్రేరేపించబడినపుడు ఒక విశిష్టగతిని సాగి రాగ, తాళ, నాద, లయ గతులుగా రెక్కలు విప్పుకొని స్వేచ్ఛా విహారం చేస్తుంది. ఇలా శ్రావ్యములైన గాన కావ్య కళల్లో కావ్య కళకు చెందిన గద్య పద్య భేదాలు రెండు విధాలు. ఇందులో పద్య కవిత అనంతమైన ఛందో వైవిధ్యాన్ని కూర్చుకొని అక్షరగణ, మాత్రా గణాల సంయోజనంతో వృత్తులుగాను, జాతి, ఉపజాతులుగాను పలువిధాల వ్యక్తమై రసాభిముఖమైంది. ఇలా లయ తాళ విన్యాసంగల పద్య కవితకు గానాంశ కూడా తోడై పద్య కవిత నుండి పద కవితా శాఖ వేరుగా రూపుదిద్దుకోగా, గద్య కవిత గానాంశను చేర్చుకొని వచన సంకీర్తనానికి దారి తీసింది. కావ్య, గాన కళల మేళగింపుతో రూపుదిద్దుకొన్న సంకీర్తన పదకవితా ప్రక్రియ నర్తన కళను కూడా కలుపుకొన్నది. తెలుగులో ఈ ప్రక్రియకు పరికల్పకులు తాళ్ళపాక కవిత్రయమనదగిన తాళ్ళపాక అన్నమాచార్యులు, తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక చినతిరుమలాచర్యులు. వీరి పదకవితలలో మొనసూపిన భక్తి, సంగీత, నృత్యాంశములే రామదాసు భజన సంకీర్తన పద్ధతిగాను, నృత్య సంగీతముల విశ్లేషించి కొన్ని క్షేత్రజ్ఞుల పదాభినయ పద్ధతిగాను, విశుద్ధమయిన సంగీత కళాప్రస్తారమునకనువైన త్యాగరాజాదుల 'కృతి' రచనా పద్ధతిగాను వికసించి తెలుగువారి కళాసౌరభాన్ని దశదిశలా గుబాళింపజేసినది.

**వాగ్గేయకారుడు అంటే :**

**"వాచం గేయం చ కురుతే యస్సవాగ్గేయ కారకః"** - సంగీత సంప్రదాయ ప్రదర్శిని.

సంగీత సంప్రదాయజ్ఞులు శబ్దరూపమైన సాహిత్యమును 'మాతు' అని స్వరరూపమైన వర్ణమెట్టును 'ధాతు' అని అందురు. ఈ రెండింటిని సమన్వయపరచి సహృదయ రంజకముగ కృతులు రచించువాడు వాగ్గేయకారుడు. సంగీతమనగా కేవలం స్వరప్రస్తారముతో రాగమాలపించుటకాదు. మనోహర భావ సంపన్నమై, ప్రసన్నమైన పదములతో కూడుకున్న సాహిత్యముతో సమ్మేళనము పొందినపుడు అది ఆపాతమధురమై హృదయమును ఆనందతరంగితము గావించును. కావున సంగీత సాహిత్య మర్మజ్ఞుడైన కళాకారుడే ఉత్తమ వాగ్గేయకారుడనిపించుకొనును. స్వరసంచారము, మూర్ఛనలు, గమకములు, సంగతులు, మొదలైన గాన ప్రక్రియలో లయబద్ధముగా కీర్తనలు ఆలాపించినచో శ్రుతి మధురముగ ఉండును.

**శ్రీమతి ఎం. రామలక్ష్మి**

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, బేగంపేట, హైదరాబాద్ :ఫోన్ - 98480 47832

దక్షిణ భారతము కళలకు కాణాచి. అందును శ్రీరామ సాక్షాత్కారము పొంది రామ ప్రేరణచే శ్రీమద్భాగవతమును మందార మకరంద మాధుర్యముతో రచించి ఉత్తమ భక్తి మార్గమును ఆంధ్రులకు ప్రసాదించినవాడు పోతనామాత్యుడు. కంచెర్ల గోపన్న రామభక్తిలో తనసర్వస్వాన్నీ అర్పించి ఆత్మ నివేదనతో భక్త్యావేశముతో శతకము, కీర్తనలు రచించి రామభక్తి సత్యఫలప్రదమని నిరూపించి భక్తి విశ్వాసములను వెలయించి రామదాసుగా ప్రసిద్ధిగాంచెను. త్యాగరాజు తేనె లొలుకు పలుకులను రామభక్తి యను అమృతములో ముంచి గానముచేసి మనలను తరింపచేసినాడు. ఆ తరువాత ఎందరో మహానుభావులు తమ పద సంకీర్తనలతో కృతులు రచించి, పాడి మానవ సమాజాన్ని సుసంస్కృతము గావించిరి.

**ముఖ్యమైన దక్షిణాత్య వాగ్గేయకారులు కొందరు :**

**శ్రీకంఠ కృష్ణమాచార్యులు (1290-1330) :**

దక్షిణ భారతంలో వెలసిన తొలి తెలుగు సంకీర్తనాచార్యుడు శ్రీకంఠ కృష్ణమాచార్యులు 1290-1330 ప్రాంతంలో పాలమూరు జిల్లా సంతవూర అను గ్రామంలో జన్మించాడు. పుట్టుగ్రుడ్డి అయిన ఇతడు సింహాచలస్వామి అనుగ్రహంతో రచించిన "సింహగిరి నరహరి వచనములు" మూడు వందల వరకు లభించాయి. తంజావూరు సరస్వతీ మహలులోని రామాయణ కథాగేయాలు కృష్ణమాచార్య విరచితములేయని కొందరు పరిశోధకుల అభిప్రాయం. ఇవేకాక రామనామాలు నృసింహనామాలు, తులసీ మాహాత్మ్యము అన్నవి కూడా ఇటువంటి రచనలే అయినా, సింహగిరి నరహరి వచనాలలో కొన్ని తాళలయలుగలిగి తంబురా శ్రుతితో పాడుకోవడానికి వీలైన గేయరచనలు. బహుశ నాటి వైష్ణవాలయాలలో సంకీర్తన సేవల్లో సంకీర్తనాపరులు పాడుతూ ఉండేవారేమో. అంతేగాక "అల కృష్ణమాచార్య నధ్యాత్మ వినుతి రాక గొన్నాళ్ళు విరక్తుండనైతినని" తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారు తాళ్ళపాక వాగ్గేయకారులతో తలపోసి పలికినట్లున్న పంక్తులు పైవిషయాన్ని సూచిస్తున్నాయి. దీనిని బట్టి సింహగిరి నరహరి వచనాలే మొదటివి. అనిబంధపదాలకు, చూర్ణాఖ్య పదాలకేగాక తాళగంధి వచనాలకు పరికల్పకుడు, ఆద్యుడు కృష్ణమాచార్యులు.

**తాళ్ళపాక అన్నమాచార్యులు (క్రీ.శ.1424-1503) :**

పదకవితా పితామహుడని, హరికీర్తనా చార్యుడని, సంకీర్తనాచార్యుడని కీర్తింపబడిన తాళ్ళపాక అన్నమాచార్యులు "సంకీర్తనా పరిశుద్ధిన్ దగ జేయబూని" లక్ష్యలక్షణ సమన్వయంతో వేలకొలది సంకీర్తనలు రచించాడు. పదకవితా ప్రక్రియకు ప్రామాణికతను కల్పించాడు. సంకీర్తన లక్షణము అనుగ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు. తానొక్కడే సంకీర్తల లక్షణాలకు లక్ష్యాలనదగిన ముప్పై వేలకు పైగా సంకీర్తనలను శృంగార, ఆధ్యాత్మిక రీతుల్లో చెప్పాడు. 'పాటలెల్లా పాడుకుంటా భూమిలో వారికెల్లా నోరనూనిపోసినాడు! పాటలన్నీ పాడుకొని, వ్రాసి తన సంకీర్తన భాండాగారంలో భద్రపరచినాడు. భజనలు చేసి, భజన కూటములు నిర్వహించి వైష్ణవ భక్తిని చాటాడు. "శరణు శరణు సురేంద్ర వందిత శరణు శ్రీసతి వల్లభా! ... శరణు వేంకట నాయకా!!" అని మాతు ప్రాధాన్యంగల భజన కీర్తనలు ఎక్కువగా చేశాడు. "ఈ యీ యిరీతి నీగుణము నీయందె తగిలెను" అని ధాతు ప్రాధాన్యంగల రచనలు కూడా చేశాడు. అమరసింధు, ఆహిరి, సామంతం, హెజ్జిజి వంటి అపూర్వరాగాలనూ పాడాడు. "అలరులు కురియగ నాడెనదే" అను గేయంలో అమ్మవారి నాట్యాన్ని ప్రదర్శించే నృత్య ప్రధానమైన రచనలకు శ్రీకారం చుట్టినాడు. తెలుగు నాట ప్రచారంలో ఉన్న ఎన్నో దేశివరుసల్ని ఉద్ధరించి శుద్ధమైన లక్షణాలను రచించినాడు. జాజరలు, చందమామలు, చాంగుభళాలు తుమ్మెద, లాలి, సువ్వి, జోజో, జేజే, కూనూగులు, తందనానలు, కోవెల, చిలుక, ఏలలు మొదలైన వాటినన్నింటినీ తన పాటల్లో వాడుకున్నాడు.


ISBN 978-81-931105-3-9

**తాళ్ళపాక పెదతిరుమలాచార్యుడు (1458-1554) :**

అన్నమాచార్యుల కుమారుడు. తండ్రికి తగినవాడు. సంకీర్తన భాండాగార వ్యవస్థకి రూపురేఖలుదిద్ది తమ కీర్తనల న్నింటిని రాగిరేకుల మీది కెక్కించి భద్రపరచినాడు. శృంగార, ఆధ్యాత్మిక పదాలను తండ్రిగారి వలెనే చెప్పి, వచన సంకీర్తనలు ఆలాపించినాడు. సంకీర్తన వాక్పూజలు, నృత్య సేవలు చేయించారు.

**చిన తిరుమలాచార్యుడు (1488-1553) :**

పెదతిరుమలాచార్యుని పెద్ద కుమారుడు. తాతగారి సంస్కృత సంకీర్తన లక్షణ గ్రంథాన్ని ఆంధ్రీకరించినాడు. స్వయంగా వందలకొద్దీ శృంగారాధ్యాత్మ సంకీర్తనలు రచించినాడు. మంగాపురంలోని కళ్యాణ వేంకటేశుని ఆలయ జీర్ణోద్ధారం చేయించినాడు.

**పురందరదాసు (1484-1564) :**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లా తిరుహళ్ళి దగ్గర గల క్షేమపురంలో నివసించాడు. పురందర ఘట్ట అను ప్రాంతము ఈతని జన్మ స్థలము. కన్నడ దేశమున వెలసిన గొప్ప భక్తుడు, వాగ్గేయకారుడు పురందరదాసు. కన్నడ భాషలో రచించిన ఈతని కీర్తనలు, సుళాదులు, ఉగాభోగములు త్యాగరాజు కాలమున తంజావూరులో బహుళ వ్యాప్తిని పొంది కన్నడ వాగ్గేయకారులలో అగ్రేసరుడుగా వెలిగాడు. దాస సాహిత్యమునకు ఆద్యుడై, మధ్వసంప్రదాయమునకు పట్టముగట్టి కర్ణాటక సంగీత పితామహుడుగా ప్రసిద్ధిగాంచాడు. ఇతడు పూజించిన విఠలుడు పురందర విఠలా అని పిలువబడినాడు. మాయామాళవ గౌళ రాగాన్ని పరచయం చేసి గీతాలు రచించి స్వరపరిచాడు. కన్నడంలో, సంస్కృతంలో రచనలు చేశాడు. స్వరావళి అను గ్రంథమును రచించాడు. సామాజిక స్పృహకలిగి సామాన్య జనానికి కనువిప్పు కలుగునట్లు నీతిని, సత్ప్రవర్తనను బోధించాడు. సర్వమానవ భావం నిరాడంబరత, భక్తిభావము ప్రజలకు అవశ్యమని బోధించాడు. యజ్ఞ యాగాది కర్మలు వ్యర్థములని నిర్మల హృదయముతో హరినామ స్మరణయే తరుణోపాయమని ప్రకటించినాడు.

**'మరెయ బేడ మనవె నీను హరియస్మరణయ**

**యాగయజ్ఞ మాడలెకె, యోగి యతియు ఆగలేకే'**

**భక్తి లేనివారికి హరిస్మరణ వలన సౌఖ్యము తెలియదని**

**హరి భకుతిసవిఖవు అనుభవిగళల్లదెమిక్క'**

అని, చిత్తశుద్ధి లేని డాంభికాచారములు నిరర్థకములని చెప్పెను. ఈతని కృతులు విఠలునిగా ప్రసిద్ధిగాంచిన శ్రీభగవానునికి అంకితమిచ్చాడు. 80 ఏళ్ళు బ్రతికిన ఇతడు 4,75,000 ల కీర్తనలు రచించి స్వరపరిచాడు. విజయదాసు అను అతడు మిగిలిన 25,000 లు రచించి మొత్తం 5,00,000 పూర్తి చేశాడు.

**బిదారం కృష్ణప్ప :**

పురందరదాసు పాటలను విఖ్యాతిలోనికి తెచ్చాడు. ఎం.ఎల్.వసంత కుమారి కుమార్తె లలితాంగి "తూగిరేరంగని" అను లాలిపాటను పాడి ప్రసిద్ధిలోకి తెచ్చారు. పురందరదాసు కృతులను బహుళ ప్రచారంలోకి తెచ్చినవారు వ్యాస రాయలు, కనకదాసు, శిశునాల షరీఫ్, పుత్తూరు నరసింహనాయక్.

## భక్త రామదాసు (1620-1680) :

భక్తికి, ఆధ్యాత్మిక ప్రవృత్తికి, తాత్త్విక చింతనకు, నిర్వేదానికి ఆత్మనివేదనకు ఉదాహరణలు రామదాసు రచించిన దాశరథీ శతకం మరియు భక్తి సంకీర్తనలు. భగవంతుని చేరుకోవడానికి ఎన్ని మార్గాలున్నా అన్నింటిలోకి ఉత్తమమైనదీ సులభ సాధ్యమైనదీ భక్తి మార్గము. జీవిత చరమాంకములో అందరూ కోరేది ముక్తి. అటువంటి ముక్తికోరి సంసార బంధనాలను వదిలి రామనామ స్మరణతో తన్మయుడై నిష్కామంతో భగవంతుని ప్రార్థించి శరణాగతిని పొందిన భక్తాగ్రేసరుడు రామదాసుగా ప్రసిద్ధిగాంచిన కంచెర్ల గోపన్న.

భక్త రామదాసుగా ప్రసిద్ధి గాంచిన కంచెర్ల గోపన్న (1620-80) ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నివసించారు. పాల్వంచ పరగణాకు తహసిల్దారుగా ఉన్న కాలంలో తెలుగువారి వైకుంఠంగా చెప్పుకునే భద్రాచలంలో వెలసిన సీతారాముల గుడి, గోపుర, ప్రాకారాల నిర్మాణానికై ప్రభుత్వ ధనం వెచ్చించి ప్రభువు చేత కారాగార శిక్షను పొందినవాడు. సాక్షాత్తూ భద్రాద్రి రాముడే తమ్ముడు లక్షణునితో కూడి వచ్చి రామదాసు విషయంలో కల్పించుకొని అతనిని చెరనుండి విడిపించి రామభక్తిని ప్రకటించుకున్న భక్తాగ్రేసరుడు.

**"ఆకార సదృశ ప్రజ్ఞః ప్రజ్ఞయా సదృశాగమః"** అని కీర్తింపబడిన రాముని గుణ సంకీర్తనములో శరణాగతి పొందిన దాసభక్తి గోపన్నది. రామభక్తి సామ్రాజ్యంలో పరవశించి పాడుకొని తబ్బిబ్బై తన కాలములోని వారికి భక్తి అనే అమృతాన్ని పంచిన మధుర వాగ్గేయకారుడు, శతకకారుడు కూడా "శ్రీరఘురామ, చారు తులసీదళధామ, శమ క్షమాది శృంగార గుణాభిరామ, త్రిజగన్నుతశౌర్య రమాలలామ" అంటూ రామగుణ సంకీర్తన ద్వారా దాశరథీ శతకమును ప్రారంభించాడు. శతకంలోనూ సంకీర్తనల్లోనూ భద్రాది రాముని పరతత్త్వంగా దర్శించాడు గోపన్న. రాగంలో, గతిలో, భావంలో ఒక్కొక్క సంకీర్తనం ఒక్కొక్క ముక్తకం. 16వ శతాబ్దికి పూర్వం రూపగోస్వామి భక్తిరస సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. నవవిధ భక్తి సంప్రదాయం, భాగవతంలో కనిపిస్తే పంచవిధ భక్తి సంప్రదాయం వైష్ణవ ఆళ్వారుల భక్తి పాశురాలలో కనిపిస్తుంది. రూపగోస్వామి ద్వారా ప్రతిపాదితమైన భక్తిరస సిద్ధాంతం మధుసూదన సరస్వతి చేత రచింపబడిన లక్షణ గ్రంథంలో పరిపూర్ణ రసావతారాన్ని తాలుస్తుంది. రూపగోస్వామి భక్తిని ముఖ్య, గౌణ భేదాలుగా పరిగణించాడు. ముఖ్య భక్తిని శాంత, ప్రీతి, ప్రేయో, వత్సల, మధురభక్తులని ఐదు విధాలుగా చెప్పాడు. ఈ పంచవిధ భక్తులే రామదాసు కీర్తనల్లో ప్రకటితమైనాయి.

**"ఏ తీరుగనను దయజూచెదవో ఇనవంశోత్తమరామా"** అంటూ శరణువేడినా

**"కోదండరాములు మముగన్నవారు**
**ధరలో నాదరించి పెంచి విడనాడలేరు"**

........................................

**"పట్టాభిరాముల చెయిపట్టినాము**
**మేము గట్టిగ యమునికి నామము బెట్టినాము"**

అని అన్నా...

**"జానకీ రమణా-కల్యాణాగుణ సజ్జనావన నిపుణా"** అని గుణకీర్తనం చేసినా

**"రామజోగి మందు గొనరే"** యని యెలుగెత్తి చాటినా ఆత్మ సమర్పణలో రామదాసు భక్తి పరాకాష్టకు చెందినది.

 ISBN 978-81-931105-3-9

తానాషా ధనమును భద్రాద్రి రాముని గుడి, గోపుర ప్రాకారాలకు, రాముని, లక్ష్మణ, సీతమ్మ, భరత, శత్రుఘ్నుల నగలకై ఖర్చుపెట్టి, కారాగారమున శిక్షననుభవించునపుడు బాధలకోర్వగలేక "ఎవడబ్బ సొమ్మని కులుకుచు తిరిగేవు రామచంద్రా!" అని నిలదీయగల్గిన భక్తాగ్రేసరుడు. నేరక చేసిన నేరము లెంచకుమని-

**తప్పులెన్నవద్దు - నా తల్లిదండ్రి నీవంటి**

**మాయొప్పులకుప్ప వటంటి - మాయప్పవు నీవనుకొంటి**

**అప్పటప్పటికి తప్పకనీవే - తిప్పలబెట్టక తీర్చిదిద్దుకొను** అని, నన్ను రక్షింపకున్నను రక్షకులెవరింక రామచంద్రా అంటూ శరణుగోరినవాడు రామదాసు.

**క్షేత్రయ్య (1600-1680) :**

పదకవితా ప్రపంచాన్నేలిన చక్రవర్తి. విరివిగా క్షేత్రాటనం చేసి బహురాజాస్థానాలు దర్శించి అభినయ యోగ్యములైన ధాతుమాతు సమప్రాధాన్యంగల శృంగారపదాలను మువ్వగోపాల ముద్రతో నాలుగు వేలకు పైనే రచించి, పాడి అభినయించి, రసికులైన నాయకరాజుల మన్ననలు పొంది గోలకొండ పాదుషా చేత బహుమానముల వడసి తులసిమూర్తిని గెలిచి, "క్షేత్రజ్ఞులవారి శృంగార పదమే పదము" అన్నట్లు పదములను తీర్చి దిద్దినవాడు క్షేత్రయ్య. "శ్రీపతి సుతుబారికి నేనోపలేక నిను వేడితే కోపాలా? మువ్వగోపాల" అని మువ్వగోపాల ముద్రలో రచించాడు.

తంజావూరు నాయకరాజులు పదకవితలకు,యక్షగానాలకు పట్టంగట్టి ఆదరించగా మహారాష్ట్ర ప్రభువులు తాము స్వయంగా కవులై, కవి పండితులను, కవయిత్రులను ఆదరించారు. ఘనం శీనయ్య, గోవిందసామయ్య, కూన సామయ్య, సారంగపాణి, మూవనల్లూరు సభాపతయ్య మొదలైన వారు 17, 18 వ శతాబ్దాల్లో పదాలు వ్రాసి, శిక్షణ ఇచ్చి ఇతరులచేత కూడా ప్రదర్శింప చేసేవారట.

వీరి తరువాత (క్రీ.శ.1762-1827) శ్యామశాస్త్రులు, (1767-1847) త్యాగరాజు, (క్రీ.శ. 1776-1835) ముత్తుస్వామి దీక్షితులు తంజావూరులో భక్తిభావాలతో విశుద్ధ రాగభావాలను వెదజల్లి సంగీత ప్రపంచంలో త్రిమూర్తులని పేరుగాంచారు. తాళ్ళపాక పదకవితలలో సుకుమారంగా భాసించిన సంకీర్తన ఈ త్రిమూరుల మూలముగా అనుభవ యోగ్యమై రాగ రంజితమైంది.

**త్యాగరాజు (1767-1847) :**

తిరువారూరుల్‌లో రామబ్రహ్మ దంపతుల కనిష్ఠ పుత్రుడు. త్యాగయ్య పుట్టి పెరిగినది తమిళ దేశంలో అయినా మాతృభాష తెలుగే. త్యాగరాజకృతులన్నీ తెలుగు పలుకుల తేనెల సోనలూరేవే. సంస్కృతంలో కృతి వ్రాసినా తెలుగుతన ముట్టిపడుతుంది. తమిళరాజ్యములోని తంజావూరు ప్రాంతము నుండి సంగీతముతో పాటు త్యాగరాజు తన భగవదనుభవమును పలువిధములుగా జనుల హృదయాలలో ప్రతిష్ఠింపజేశాడు. సకల జనాకర్షణమగు గానకళను సహజ సంపదగాగల త్యాగయ్య తన మనోహర కృతులతో భక్తి ప్రబోధము గావించిన ఉత్తమ వాగ్గేయకారుడు. విశ్వ జనీనమగు సుఖశాంతులకు రామభక్తియే దిక్కని, రాముని దివ్య నామసంకీర్తనమే పరమహితమని బోధించి, దివ్యనామ భజనలు చేస్తూ, భక్త గోష్టులతో తన ప్రత్యేక గాన సంప్రదాయాన్ని స్థిరముగా నిలిపినవాడు త్యాగయ్య. ఈతని కృతులలో 'త్యాగరాజనుత' అను ముద్ర అన్నది ముఖ్య లక్షణంగా కనిపిస్తుంది. గానమునకు అనుకూలమైన కృతులను లలిత పద గుంఫనములతో, మధురభావ సమన్వితముగా రచించి కర్ణాటక సంగీతమునకు కావలసిన కృతులకు తెలుగు భాషయే

తగినదనే భావన వాగ్గేయకారులలో కలిగించిన వాడు త్యాగయ్య.

దక్షిణ దేశమందు దేవాలయములలో, దేవుని ఊరేగింపులలో దివ్యనామ భజన గోష్ఠులు, సంకీర్తనములు గావించుట జరిగేవి. ఈ సంప్రదాయ భజనోత్సవాలలో సందర్భోచితంగా పాడుటకు అనువైన కొన్ని కృతులు త్యాగరాజు రచించెను, అవి 'ఉత్సవ సంప్రదాయ కీర్తనలు' గా ప్రసిద్ధి చెందినవి.

త్యాగరాజ కృతులలో 'ఘనపంచరత్నములని' సంగీత లక్షణములైన పల్లవి, అనుపల్లవి, చరణములందు వేరు వేరు గతి భేదములను కలిగి ఉన్నవి. ఈ పంచరత్నములలో ఐదు కీర్తనలున్నవి. అవి 'జగదానందకారక', 'సాధించెనే ఓమనసా', 'కన కన రుచిరా', 'దుడుకుగల నన్నేదొరకొడుకు బ్రోచురా', 'ఎందరో మహానుభావులు'. ఇరువది రెండు శ్రుతిసమ్మేళనములు కలిగిన పూర్ణ రాగములు, వీణా వాద్యములో తానములను విస్తరించి పాడుట కనువైనవి. శ్రీరామ స్మరణమే ప్రాణముగా కీర్తనలు రచించి, స్వరపరచి, పాడి శిష్యులకు నేర్పించిరి. అంతేగాక 'ప్రహ్లాద భక్తి విజయము' అను యక్షగానమును రచించారు త్యాగరాజు. త్యాగరాజు శిష్యుడు అయిన బాలాజీపేట వేంకటరమణ భాగవతులు కొన్ని కృతులు రచించిరి.

**వీణకుప్పయ్యర్ త్యాగరాజు శిష్యుడు :** ఇతడు తిరువత్తియూరు నివాసి, కృష్ణభక్తుడు. శ్రీకృష్ణునిపై కృతులు రచించాడు.

**పట్టణం సుబ్రహ్మణ్య అయర్ :** ఈయన కూడా త్యాగరాజు శిష్యుడు.

**తూము నరసింహదాసు :** ఇతను త్యాగరాజుకు సమకాలికుడు. గుంటూరులో నివసించిన ఈయన దేశమంతా తిరిగి నెల్లూరు వెళ్ళి రంగనాథుని సేవించి భద్రాచలం వచ్చి శ్రీరామ చంద్రమూర్తికి కైంకర్యాలు చేయించినాడు. రాజా తూము నరసింహదాసు తల్లిదండ్రులు అచ్చయమంత్రి-వెంకమ్మ. సంస్కృతాంధ్ర సాహిత్యములలో సంగీతములో పాండిత్యము గలవాడు. గుంటూరు డివిజన్ కొలువులో ఉద్యోగి. పారమార్థిక చింతనతో భక్తి ప్రబోధ చేశాడు. రామభక్తి, వేదాంత తత్త్వము కలిగి సీతారాములకు భక్తితో కైంకర్యానికి ఉపయోగించే ఉత్సవ సంప్రదాయ కృతులు, మేలు కొలుపులు, హెచ్చరికలు, లాలిపాటలు, మంగళ హారతులు రచించాడు.

**శ్యామశాస్త్రులు (1762-1827) :** కామాక్షీ దేవత కరుణా కటాక్షంతో కృతులు రచించినాడు. అన్నీ సంస్కృతంలోనే ఉన్నాయి.

**సదాశివ బ్రహ్మేంద్ర :** ఈతని కీర్తనలు కూడా సంస్కృతములో రచించబడినవి. 23 కీర్తనలున్నవి.

'మానస సంచరరే బ్రహ్మణి, మానస సంచరరే' అను కీర్తన

'పిబరే రామ రసం - రసనే పిబరే రామ రసం' అను కీర్తన

'భజరే రఘువీరం యమానస భజరే' అను ప్రసిద్ధి పొందిన కీర్తనలు ఇతనివే.

**స్వాతి తిరుణాల్ :** 109 నవరాత్రి కీర్తనలు రచించింది. 'పాహిమాం శ్రీ వాగీశ్వరి, పాహి భువనేశ్వరీ' అని అమ్మవారి స్తుతి రచనలివి.

**మైసూర్ వాసుదేవాచార్య :** 'ఇంత పరాకేలనయ్య అభిమానముతో బ్రోవరావా' అంటూ 'బ్రోచేవారెవరురా, నినువిన రఘువరా' అంట రామభక్తి కీర్తనలు 160 దాకా రచించాడు.

**నారాయణ తీర్థులు :** తరంగములు - 1610-1745 లో జీవించాడు. కూచిమంచి అగ్రహారంలో నివసించాడు. జయదేవుని గీతగోవిందం ప్రభావంత 'కృష్ణలీలా తరంగిణి'ని రచించాడు.


ISBN 978-81-931105-3-9

ఇతని కీర్తనల్లో నాట్యానుగుణంగా ఉన్నవి కొన్ని. జయజయదుర్గే, జితవైరివర్గే అను కీర్తనను కూచిపూడి నృత్యంగా అభినయిస్తారు.

**'కృష్ణం కలయ సఖి సుందరం'**

**'ఆలోకయే శ్రీ బాలకృష్ణం'** మొదలైనవి ప్రసిద్ధమైనవి. ద్వాదశ తరంగాలలో శ్రీ కృష్ణ ప్రాదుర్భావం నుంచి, శ్రీ రుక్మిణీ కల్యాణ మహోత్సవం వరకూ వర్ణింపబడి ఉన్నాయి.

**ముష్టిపల్లి వేంకట భూపాలుడు (17-18వ శతాబ్దం) :** రాజవోలు పాలకుడై ముష్టిపల్లి వేంకటరెడ్డి గద్వాల రాజుల దాయాది. సంగీత సాహిత్య కోవిదుడు. 108 క్షేత్రాలను వర్ణిస్తూ దివ్యదేశ మాహాత్మ్య దీపిక అను ద్విపద కావ్యం 'రాజవోలి వేంకటేశ్వర శతకం', రాజవోలి వేంకటేశ్వర కీర్తనలు వ్రాశాడు. ఇవి 3476, ఇతని రచనలు అముద్రితాలు.

**మరింగంటి వరదదేశికులు (1716) :** ఇతనిది నల్లగొండ జిల్లా సిరిపురం. 'తిరునామాలు' రచించాడు.

**మరింగంటి అప్పల దేశికులు (1730) :** మునగాల మండలం నరసింహపుర నివాసం. సంస్కృతంలో వ్రాసిన స్తోత్రాలు, దేశీయమై తిరునామాలు, మంగళ హారతులు.

**మరింగంటి నరసింహ దేశికులు :** తిరునామాలు, మంగళ హారతులు.

**ముద్దు బాలంభట్టు (1780) :** 257 సంకీర్తనలతో కూడిన ఆరు కాండల రామాయణం. మంథెన్న రామాయణంగా ప్రసిద్ధి పొందింది. అయోధ్య రాముడికే అంకితమిచ్చాడు.

**కామ సముద్రం అప్పలాచార్యులు (18వ శతాబ్దం) :** గీతగోవిందంలోని 24 అష్టపదులు, నారాయణ తీర్థుల శ్రీకృష్ణ లీలా తరంగిణిని తెలుగులోకి అనువదించాడు.

**రంగరాజు కేశవరావు :** ఖిలాషాపూరుకు చెందిన కేశవరావు మేలుకొలుపు పాటలు రామాభ్యుదయం, హనుమద్విజయ దాశరథీ శతకం రచించాడు.

**మామిడిపల్లి సాంబశివశర్మ (1870) :** వేములవాడ రాజరాజేశ్వరాలయంలో ప్రతి దినము వినబడే సుప్రభాతకర్త, మంగళహారతులు, కీర్తలను రచించాడు.

**కైరంభూమదాసు :** ఇతని అసలు పేరు పురుషోత్తమ కవి. కరీంనగర్ రాయికల్ గ్రామ నివాసి. కీర్తనలు, తిరునామాలు, మంగళ హారతులు రచించాడు.

తెలంగాణ సాహితీ క్షేత్రంలో అసంఖ్యాకమైన కీర్తనలు వెలువడ్డాయి. చింతపల్లి దున్న ఇద్దాసు, మన్నెంకొండ హనుమద్దాసు, రాకమచెర్ల వెంకటదాసు, వేపూరు హనుమద్దాసు, చంద్రమౌళీశ్వర స్వామి, అన్నావధూత, జైశెట్టి రాజయ్య మున్నగువారు భక్తి పూరితమైన భజన పాటలు, ఆధ్యాత్మ భావ విలసితమైన కీర్తనలు రచించి తరించి భక్తులను తరింప చేశారు. ఒక్క పాలమూరు జిల్లాలోనే నూటికిపైగా వాగ్గేయకారులున్నారని పరిశోధకులు తేల్చి చెప్పారు. సాహిత్యగానాంశాలను మేళగించుకొని భక్తిభావ సమన్వితమై ప్రబోధాత్మకమైన పదకీర్తనలు ఏకాలంలోనైనా రచింపబడుతూనే ఉంటాయనడం అతిశయోక్తి కాదు.